



మహాసభనుద్దేశించి మాట్లాడుతున్న పి. నిర్మల

మహిళల హక్కుల కోసం పోరాటం

- ఐద్వా నగర మహాసభలో నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించాలని ఐద్వా నాయకురాలు పి.నిర్మల ఉన్నారు. కర్నూలు న్యూసిటీ మూడో నగర మహాసభ బుధవారం కార్మిక కర్షక భవన్‌లో నర్వహించారు. ఐద్వా జెండాను శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ పి.నిర్మల ఆవిష్కరించారు. జె.కిరణ్మయి, ఎస్. శ్యామల అధ్యక్షతన నగర మహాసభ నర్వహించారు. పి.నిర్మల, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్. అలివేలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధించి నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవు తుందని తెలిపారు. మహిళలపై దాడులు, హత్యలు, అత్యా చారాలు, వర కట్న , అత్తామామల వేధింపులు జరుగు తున్నా చట్టాలను పగడ్బ ందీగా అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారన్నా రన్నారు. మహిళల రక్షణ కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వా లు ఎన్నిచట్టాలు తెచ్చినా వాటి అమలులో పాలకులు ఘోరంగా విఫలం అవుతున్నారని విమర్శించారు. మహిళల అభివృద్ధి కోసం స్వయం ఉపాధి పథకాలు కల్పించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. స్త్రీశక్తి పథకం పేర ఉచిత బస్సు ప్రయాణంలో సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే నేడు అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అందుకోసం అన్ని బస్సులలో ప్రయాణ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. 18యేళ్లు నిండిన మహిళలందరికీ నెలకు రూ.1500 ఇచ్చేలా వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నగర కార్యదర్శి కె. అరుణ మూడేళ్లలో చేసిన పోరాటాలను వివరించారు. ఐద్వానూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యద ర్శులుగా ఎం.కుమారి, ఎస్.శ్యామల, గౌరవ అధ్యక్షులుగా ఇఎల్ఎస్ రత్నమ్మ, ఉపాధ్యక్షులుగా జి.ధన లక్ష్మి, పిఎస్.సుజాత, లక్ష్మీదేవి, సా విత్రమ్మ, ఉమాదేవి ,బాలలక్ష్మీ, షేకున్‌బి ,సహాయ కార్యదర్శులుగా నాగేశ్వరి, కిరణ్మయి, పర్వీన్, షబానా, లత మరొక 15 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నగర అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కుమారి, శ్యామల

పైరు రక్షణ సరే...రైతు రక్షణేది..?

- ప్రమాదకర రసాయనాలు పిచికారు చేయరాదు -వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్

రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో దున్నిన తర్వాత విత్తనం నాటి మొలక వచ్చిన క్రమం నుండి మొదలు పంట చేతికొచ్చే వరకు పైరుకు అనేక రకాల మందులను పిచికారి చేస్తుంటారు. పైరుపై మందు పిచికారి చేసే క్రమంలో మాత్రం రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదు. మందు పిచికారి చేసేటప్పుడు ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌజులు ధరించాలి. వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది.ఈ క్రమంలో మందుల పిచికారిపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం...



మాస్క్, గ్లౌజ్ లేకుండా పత్తి పంటకు మందు పిచికారి చేస్తున్న రైతు

పైరుకు మందులను పిచికారి చేస్తున్న క్రమంలో ముఖానికి ఎలాంటి రక్షణ కవచం ధరించకుండా మందును పిచికారి చేస్తున్నట్లు కొంతమంది రైతులు చెబుతున్నారు. మందులు పిచికారి చేసిన అనంతరం తమకు కొంత ఇబ్బంది అవుతోందంటూ వాపోతున్నారు. కళ్లు ఎరుపెక్కడం, జ్వరం రావడం, జలుబు కావడం, తల తిరగడంతో పాటు ఒళ్లంతా దద్దుర్లు రావడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నా మన్నారు. ఇవన్నీ తమకు సాధారణంగా అనిపిస్తోందని ఏదైనా అతిగా అనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడుతున్నామన్నా రు. ప్రస్తుతం పత్తి, కంది, ఉల్లి, వరి పంటలకు కలుపు, చీడపీడల నివారణకు రసాయన మందులను పిచికారి చేస్తున్నారు.

తగిన మోతాదులోనే మందులను వాడాలి: రైతులు వాడే పురుగుమందులను పరిమితి మేరకే తగినంత మోతాదులో వాడాలి. పురుగు చావాలనే కోరికతో ఎక్కువ మోతాదులో మందులను వేయడం వలన ఖర్చు పెరగడమే కాకుండా పురుగులు ఆ మందుకు రోగనిరోధక శక్తిని పెంచుకుంటాయి.

డ్రోన్ టెక్నాలజీతో పిచికారి చేయడం మేలు: వ్యవసాయంలో డ్రోన్ పరికరాలను ఉపయోగించడం వలన పిచికారి చేసే పురుగు మందు సరైన క్రమంలో పంటలపై స్ప్రే చేయవచ్చు. ఈ సాంకేతికతతో రైతులకు సమయం, శ్రమ ఆదా అవుతుంది. ఆధునిక డ్రోన్లు 10-20 లీటర్ల సామర్థ్యం కలిగి ఉంటాయి. ఈ డ్రోన్లు కేవలం ఒక ఎకరాను 10-15 నిమిషాల వ్యవధిలోనే పైర్లకు మందు పిచికారి చేయవచ్చు.

మందు ప్రభావానికి గురైతే: పురుగు మందు ప్రభావానికి గురైన వ్యక్తి నోట్లో వేలు పెట్టి వాంతి చేయించాలి. మూర్ఛ పోయిన సందర్భంలో మూతికి గాయం కాకుండా రెండు దవడల మధ్య గుడ్డ ఉంచాలి. శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు తడి బట్టతో నెమ్మదిగా తుడవాలి. శరీర ఉష్ణోగ్రత బాగా తగ్గితే దుప్పటి కప్పి వెచ్చగా ఉంచాలి. పిచికారి సమయంలో రసాయన మందుల ప్రభావం ఊపిరితిత్తుల నుంచి నేరుగా మెదడుకు వెళ్తుంది. నిర్లక్ష్యం వహిస్తే ఒక్కోసారి ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే ఆస్కారం ఉంది. వ్యక్తి తలపై, శరీరంపై, కాళ్లు, చేతుల మీద గాయాలు ఉన్నప్పటికీ వారు వాటిని పట్టించుకోకుండా మందులను పిచికారి చేయడం వలన గాయాల ద్వారా శరీరంలోకి వెళతాయి.

పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు: పైరుకు చీడపీడలు ఆశించినప్పుడు మొక్కను లేదా పైరును అనుభవం, పరిజ్ఞానం ఉన్న వ్యవసాయ ఉద్యాన అధికారికి చూపించి వారు సూచించిన మందును వాడాలి. మందు పిచికారికి ముందు వ్యక్తి తప్పనిసరిగా ముక్కు, కళ్ళకు మందు తాకకుండా హెల్మెట్ లాంటిది తప్పనిసరిగా ధరించాలి. పురుగు మందు డబ్బా మూత నోటితో తీయకూడదు. మందును ట్యాంకుల్లో కలుపుకునే సమయంలో చేతులకు తొడుగులు ఉపయోగించాలి. ఆ సమయంలో బీడీ, సిగరెట్, గుట్కా, వాడడం వల్ల ఎక్కువ మంది రైతులు అనారోగ్యానికి గురవుతున్నారు. గాయాలు అయిన చేతులతో మందు పిచికారి చేయరాదు. పిచికారి పూర్తయిన వెంటనే కాళ్ల,చేతులు సబ్బుతో కడుక్కోవాలి తలస్నానం చేయాలి. పరిశుభ్రంగా స్నానం చేశాక ఆహారం తీసుకోవాలి.

రైతులు సేంద్రియ సాగుకు మొగ్గుచూపాలి: దేశంలో వ్యవసాయ రంగం నష్టాలతో ఏటావేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులు రసాయన ఎరువులు పురుగుమందుల కొనుగోలు కోసం చాలా ఖర్చు చేస్తున్నారు. పంట నష్టాలతో ఒక్కోసారి రైతు అప్పుల్లో కూరుకుపోతే బయటకు రావడం అసాధ్యంగా మారుతుంది. అలాంటప్పుడు ప్రత్యామ్నాయంగా ఖర్చు లేని బయో పెస్టిసైడ్స్‌ను వాడాలి.

లేబుల్ ఉందో.. లేదో చూడాలి

- ఎఒ రవి ప్రకాష్



క్రిమిసంహారక మందు కొనుగోలు సమయం లో ఏదైనా మందు డబ్బాపై లేబుల్ ఉందో లేదో గమనించాలి. లేబుల్ లేని వాటిని కొనుగోలు చేయరాదు. లేబుల్‌తో పాటు మందు సీసాపై ప్రకటించిన తేదీ, మందు శాతం, పరిమాణం, విష ప్రభావానికి సంబంధించిన సూచనలు పిచికారి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గమనించాలి. సీలు తీసిన మందు డబ్బాలు, పాకెట్లు కొనుగోలు చేయకూడదు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు తప్పకుండా పొందాలి.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జీ కలెక్టర్ నవ్య

మహిళలు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

- ఇన్‌ఛార్జీ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పేర్కొన్నారు. బుధవారం కర్నూలు ఎ.క్యాంపులో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'స్వస్థ నారీ సశక్త పరివార్ అభియాన్ ' మాసోత్సవాలు, 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.నవ్య పాల్గొని మాట్లాడారు. రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమైందన్నారు. స్వస్థ నారీ శశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాలను క్యాంపెయిన్ మోడ్‌లో లాంచ్ చేయడం ద్వారా తెలియజేస్తున్నారన్నారు.. మన జీవనశైలి విధానం లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ ద్వారా కూడా కొంత హెల్తీగా ఉండే పరిస్థితి ఉంటుందన్నారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలనే విషయం పై ఎక్కువ శ్రద్ధ వహించి బ్యాలెన్స్ డైట్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గర్భవతుల ఆరోగ్యం మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెడుతుందన్నారు. టేక్ హోమ్ రేషన్ కిట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్‌ను వారికి అందజేస్తున్నా మన్నారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాళ్లను పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన వాటిని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను డాక్టర్ నవ్య ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారులు రామనాథం, డా.నరేష్, ఐసిడిఎస్ పిడి విజయ, డిఎంహెచ్ఒ డాక్టర్ శాంతికళ, డిసి హెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, డిఐఒ డాక్టర్ నాగప్రసాద్, కార్పొరేటర్ పద్మలత, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఇన్‌ఛార్జీ కలెక్టర్ నవ్య

ఆరోగ్యంపై అవగాహన అవసరం

- జిజిహెచ్‌లో 'స్వస్త్ నారి - స్వశక్త్ పరివార్ అభియాన్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మహిళల ఆరోగ్యంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వస్త్ నారి - శశక్త్ పరివార్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిరంతరాయంగా కొనసాగనుందన్నారు. మహిళ ఆరోగ్యమే కుటుంబ బలం ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే, ఆమె కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. కుటుంబం సంతోషంగా ఉంటే సమాజం శక్తివంతమవుతుందన్నారు. అనీమియా నివారణకు రక్తహీనత సమస్యలపై పరీక్షలు, సలహాలు ఇవ్వడం గర్భధారణలో జాగ్రత్తలు తల్లీబిడ్డ ఆరోగ్యానికి సంబంధించిన వైద్య సూచనలు ప్రసూతి అనంతర సంరక్షణ మహిళలు ప్రసవానంతరం అనుసరించాల్సిన పద్ధతులు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి ఆసుపత్రిలో వైద్య సేవలు పొందే గర్భిణీ స్త్రీలు, యువతులు, వృద్ధ మహిళలకు ఈ అవగాహన శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని అన్నారు. కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ స్వస్త్ నారి - శశక్త్ పరివార్ అభియాన్ ద్వారా మహిళల ఆరోగ్యం కాపాడితే, అది సమాజం మొత్తానికి శక్తివంతమైన పునాది వేస్తుందన్నారు. మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటిస్తే కుటుంబంలో వైద్య సమస్యలు తగ్గుతాయన్నారు. కెఎంసి వైస్ ప్రిన్సిపల్, డాక్టర్ హరి చరణ్, జనరల్ సర్జరీ విభాగపు వైద్యులు, డాక్టర్ మాధవి శ్యామల, పెథాలజీ హెచ్ఒడి డాక్టర్ బాలేశ్వరి, గైనిక్ హెచ్ఒడి, డాక్టర్ సావిత్రి, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న ఛైర్మన్ నబి సాహెబ్

రైతులను మోసం చేయొద్దు

- పత్తి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నబి సాహెబ్

ప్రజాశక్తి- పత్తికొండ

టమోటా రైతులను నాణ్యత పేరుతో మోసం చేయొద్దని పత్తికొండ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నబిసాహెబ్ హెచ్చరించారు. బుధవారం పత్తికొండ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మార్కెట్ సెక్రెటరీ కార్నలీస్ అధ్యక్షతన వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నబి సాహెబ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా టమోటా రైతులను ఆదుకోవాలని కిలో రూ 8 కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. వ్యాపారస్తులు కిలో రూ 2, 3 తో కొనుగోలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో టమోటా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రయోజనాల కోసం తమ ప్రభుత్వం పనిచేస్తూ ముందుకెళ్తుందని అన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి వ్యాపారస్తులు రైతులందరూ సహకరించాలని కోరారు. వ్యాపారస్తులు అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ ఎస్ఎం.హర్షద్ పాల్గొన్నారు.



విశ్వకర్మకు నివాళి అర్పిసుత్న్న అడిషనల్ ఎస్‌పిలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్

తొలి వాస్తు శిల్పి విశ్వకర్మ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రపంచంలోనే తొలి వాస్తు శిల్పిగా విశ్వకర్మను భావిస్తారని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి కృష్ణమోహన్ పేర్కొన్నారు. బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో విశ్వకర్మ చిత్ర పటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ... కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యం ఉంటే ఏదైనా సాధించవచ్చనే శక్తివంతమైన సందేశాన్ని విశ్వకర్మ ద్వారా మనం నేర్చుకోవచ్చున్నారు. శిల్పకారులు, కళాకారులందరూ విశ్వకర్మను తమ ప్రేరణగా భావించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. వివిధ వృత్తులలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరి వెనుక ఉన్న ప్రేరణే విశ్వకర్మ అన్నారు. ఎఆర్ డిఎస్‌పి భాస్కర్ రావు, ఆర్‌ఐలు జావేద్, నారాయణ, ఆర్ ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



రక్త దాతలకు సర్టిపికెట్ ఇస్తున్న ఆర్‌యు విసి వెంకట బసవరావు

రక్తదానంతో ప్రాణదాతలుగా మారాలి

-విసి వెంకట బసవరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులు రక్తదానం చేసే ప్రాణదాతలుగా మారాలని వర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు అన్నారు. బుధవారం రాయలసీమ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలతోపాటు, ఆపరేషన్లు, తలసేమియా మొదలైన అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి రక్తదాతలే ప్రాణదాతలు గా నిలుస్తారన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు , వర్సిటీ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య సివి.కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. వెంకటరత్నం, డాక్టర్ బి.విజయుడు, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్ వేధింపుల ఆపాలి



ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులపై మున్సిపల్ కమిషనర్ వేధింపులు ఆపాలనీ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్.నరసింహులు, నగర అధ్యక్షులు వై.నగేష్ డిమాండ్ చేశారు. ఆర్.నరసింహులు మాట్లాడుతూ కర్నూలు నగరం చాలా పెద్ద నగరం కార్పొరేషన్ అయిన నాటి నుండి శివారు ప్రాంతాల్లో కొత్త కాలనీలు పెరిగి నగర జనాభా ఆరు లక్షలనుంచి ఎనిమిది లక్షలకు పెరిగిందన్నారు. గతేడాది కొత్తగా మున్సిపల్ సిబ్బంది నియమించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. రిటైర్ అయిన, అనారోగ్యంతో మరణించిన స్థానంలో కొత్తవారిని తీసుకోలేదన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ నగరం అంటూ ప్రకటలు ఇస్తే సరిపోదని, కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో గతంలో వైసిపి ప్రభుత్వం తీసుకున్న కార్మికులను తొలగించి వారి స్థానంలో టిడిపి వారి తరపు కార్మికులను నియమించడం వలన పాత కార్మికులు నష్టపోయి వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి తప్ప నగరానికి ఒరిగిందేమీ లేదన్నారు. రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఆట లాడుతున్నారని విమర్శించారు. కొత్తసిబ్బందిని నియమించడంలో వారికి చేతకావడం లేదన్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పనులు చేయించినా పనులు పూర్తి కాకపోవడంతో మున్సిపల్ కమిషనర్ ఉద్యోగులపైన ఒత్తిడి పెంచి ఎలాగైనా పనులు పూర్తి చేయాలని మానసిక వేదనకు గురి చేస్తూ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం చాలా దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల పైన వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. కొత్త సిబ్బందిని నియమించి నగరాన్ని స్వచ్ఛ నగరంగా చేయాలని మున్సిపల్ ఉద్యోగులపై ఒత్తిడిని తగ్గించాలని కోరారు.

నేడు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

సిఐటియు మండల కార్యదర్శి యం.రవిచంద్ర

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామం పిహెచ్‌సిలో ఈ నెల 18న గురువారం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఉన్న సందర్భంగా పత్తికొండ పుచ్చకాయలమాడ పిహెచ్‌సి మెడికల్ అధికారులకు సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర, ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పావని, ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఎం. రవిచంద్ర ఆశ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పావని మాట్లాడుతూ ఈనెల 23న కర్నూలులో కేకే భవన్‌లో జరిగే ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రభుత్వం ముందు ఉంచిన ఆశల డిమాండ్లను పరిష్కరించాలని జిల్లా మహాసభల్లో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పిలుపుమేరకు రాబోయే రోజుల్లో ఆశాల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. పత్తికొండ పుచ్చకాయల మాడ ఆశా వర్కర్లు స్వాతి, వెంకటేశ్వరమ్మ, అనిత, రాధా, సునీత, హుస్సేన్ బి, గౌరీ, ముని లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

25న వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా సమావేశం

వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఎస్ వి మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



వైసిపి ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక సమావేశం ఈనెల 25న నిర్వహిస్తున్నారు. కర్నూలు జిల్లా లోని గ్రామస్థాయి మండల స్థాయి నియోజవర్గ స్థాయి ఎస్‌సిలు పాల్గొని విజయవంతం చేయాలని నంద్యాల, కర్నూలు జిల్లాల ఎస్‌సి సెల్ ఇంచార్జ్ ఉప్పల యోబు, నంద్యాల జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడారు. 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని సిఎం చేసుకోవాలని ఎస్‌సిలమంతా ఒక్కమాటపై వుండాలని అన్నారు. 25న జరిగే ఎస్‌సి సెల్ కార్యనిర్వాహక సమావేశం పోస్టర్‌ను వై సి పి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఎస్ సి సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి కన్నెమరకల వెంకటేష్, కర్నూలు టౌన్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు కమతం పరుశురామ్, ప్రభుదాస్ ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు, కాశపోగు శ్రీకాంత్. కార్యదర్శి శివ, ఎగ్జిక్యూట్ మెంబర్లు అవతారం, నాగప్ప, పండు, వంశీకృష్ణ, హరిప్రసాద్ పాల్గొన్నారు.

వినోద వసతుల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని ప్రజలకు మెరుగైన వినోద సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన జొహరపురం రోడ్డులోని ఇండోర్ స్టేడియం, టెన్నిస్ కోర్టు, సి అండ్ డి వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, అక్కడే ఉన్న మున్సిపల్ పార్క్‌ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం పూట వ్యాయామం, వినోదం కోసం వచ్చే ప్రజలు సౌకర్యంగా ఉపయోగించుకునేలా శుభ్రత పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, నగరంలో పెరుగుతున్న నిర్మాణ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణానికి భారం కాకుండా చూసుకోవాలని కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పార్కులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా, పిల్లలు, మహిళలు, వృద్ధులందరూ సౌకర్యవంతంగా వినియోగించుకునేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని, ప్రతిపౌరుడు ఈ సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే నగరం మరింత అందంగా, ఆధునికంగా తీర్చిదిద్దబడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినోద సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఇఇ నరేష్, ఎఇ జనార్ధన్ పాల్గొన్నారు.





మహిళలతో సంతకాలు చేయిస్తున్న జిలానీబాష, రాధాకృష్ణ

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఓట్ చోర్ - గద్దె చోడ్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ నగరంలో గడియారం ఆసుపత్రి సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలానిబాష పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఉందన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికలసంఘం కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. బోగస్ ఓట్ల కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర మాజీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా ఛైర్మన్ ఎన్సి బజారన్న, పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ఇబ్బంది లేని వెండర్ జోన్లు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నగరంలోని చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో నగరంలోని 127 ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించిన తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అశోక్‌నగర్‌లో 40, బిర్లా కాంపౌండ్‌లో 10 షాపుల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. పిఎంస్వానిధి పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం రుణ పరిమితిని పెంచినట్లు తెలిపారు. తొలి విడత రూ.10 వేలను రూ.15 వేలుగా, రెండో విడత రూ.20 వేలను రూ.25 వేలుగా పెంచారని, మూడో విడత రూ.50 వేలు యథావిధిగా కొనసాగుతుందని వివరించారు. వెండర్ జోన్లలో కొత్త షాపుల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం బాలభవన్‌లోని మెప్మా కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, సిఎంఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.




కుట్టు మిషన్ అందజేస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

'పి4' కింద కుట్టు మిషన్ అందజేత

ప్రజాశక్తి - ఆదోని

పి4 విధానం కింద పట్టణానికి చెందిన వీణ కుటుంబాన్ని బంగారు కుటుంబంగా దత్తత తీసుకొని.. బుధవారం తన కార్యాలయంలో కుట్టు మిషన్ను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పి4 విధానం ద్వారా సామాజిక బాధ్యతతో సమాజంలోని వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యమని తెలిపారు. బంగారు కుటుంబంగా దత్తత తీసుకున్న వీణ భర్త గిడ్డయ్య ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారని, ప్రస్తుతం ఆమె పిల్లలతో జీవనోపాధి కోసం కష్టపడుతున్నారని వివరించారు. కుమారుడు అభిలాష్ డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతుండగా, కుమార్తె ప్రియాంక పదో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఇందిరా గాంధీ నగర్ కౌన్సిలర్ చలపతి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర, కౌసర్ భాను ఉన్నారు.

సుధాకర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి

- సంస్మరణ సభలో వక్తలు


మాట్లాడుతున్న కంటి వైద్య నిపుణులు హేమంత్ కుమార్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని వక్తలు కోరారు. బుధవారం పట్టణంలోని తేరు బజారులోని మంజునాథ మినీ ఫంక్షన్ హాలులో సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న అధ్యక్షత వహించారు. ముందుగా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఎం మండల కార్యదర్శి గోవిందు, కాంగ్రెస్ నాయకులు ఖాసీంవలీ, టిడిపి నాయకులు ఆదెన్న, ఆర్కే హాస్పిటల్ అధినేత హేమంత్ కుమార్ మాట్లాడారు. సురవరం సుధాకర్ రెడ్డి నమ్మిన సిద్ధాంతం కోసం చివరి ఊపిరి వరకు ఎర్రజెండా చేతబట్టి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు కొనసాగించారని తెలిపారు. జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని చెప్పారు. మల్లెల జీవన్ సుశీల్, ఎస్‌టియు నాయకులు తిమ్మన్న, ఎపియుడబ్ల్యుజె తాలూకా అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, జెఐహెచ్ పట్టణ అధ్యక్షులు చాంద్, సిపిఐ మాజీ నాయకులు మౌనయ్య, నీలకంఠప్ప, ఉరుకుందు, బజారి, జబ్బార్, దాదావలీ, బడేసాబ్, యోహాన బక్కర్, ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లికార్జున, లక్ష్మన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

పత్తి, వేరుశనగ, ఉల్లి పంటలను

ప్రభుత్వం కొనుగోలు చేయాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పత్తి, వేరుశనగ, ఉల్లి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, జిల్లా నాయకులు హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, కోడుమూరు ప్రాంతాల్లో పత్తి, వేరుశనగ, ఉల్లి పంటలను ఎక్కువగా సాగు చేశారని, గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. రైతు సమస్యలను పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రైతుసంఘం పట్టణ అధ్యక్షులు అబ్దుల్లా, రాఘవ రెడ్డి, బడేసావలీ పాల్గొన్నారు.

'అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి కేటాయించాలి'

ప్రజాశక్తి - మంత్రాలయం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రెండెకరాల భూమిని కేటాయించాలని దళిత, బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గురురాజ రావుకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు రామతీర్థం అమరేష్, గడ్డం నాగేంద్ర, కయ్యూన్, ఆర్.సుందర్ రాజు, ఎం.యోబు, దేవదాసు, కుమార్, ప్రభుదాసు ఆధ్వర్యంలో రాఘవేంద్ర సర్కిల్ నుంచి ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. నాయకులు చార్లెస్, ప్రసన్న, శివ, తిమ్మప్ప, ప్రభుదాసు, అనోక్, రవి, ఈరన్న, లక్ష్మన్న, రాజు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు ఉద్యమం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - ఆదోని

హక్కుల సాధనకు సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాల్లో కార్మిక, కర్షకులు కలిసి రావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్.డి.అంజిబాబు కోరారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మహానంది రెడ్డి ప్రాంగణంలో సిఐటియు పట్టణ మహాసభలు నిర్వహించారు. పట్టణ కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించారు. ముందుగా సీనియర్ నాయకులు మహానంద రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిఐటియు మహాసభల జెండాను సీనియర్ నాయకులు ఈరన్న ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు రామాంజనేయులు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ ద్వారా కార్మికులకు అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మిక చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, వివిధ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అంగన్వాడీ, ఆశా తదితర స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షులు తిప్పన, వెంకటేశులు, సరోజమ్మ, సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రూరల్ అధ్యక్షులు రామాంజనేయులు, హమాలీ యూనియన్ నాయకులు నీలకంఠ, శివ, రంగ, పెద్ద నాగరాజు, ఉరుకుందప్ప, కిష్టప్ప, ఆటో హనుమంతు, మనోహర్, సోమన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న అంజిబాబు

'పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి-ఆలూరు



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆలూరు మేజర్ పంచాయతీ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా నాయకులు పి.హనుమంతు, సిఐటియు మండల కన్వీనర్ కెపి.నారాయణ స్వామి డిమాండ్ చేశారు. బుధవారం పంచాయతీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో జ్యోతిబసు భవనం నుంచి ర్యాలీగా నినాదాలు చేస్తూ ఆలూరు మేజర్ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మేజర్ పంచాయతీలో కార్మికులకు ప్రతి నెలా జీతాలు ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచి నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, పనిముట్లు, గ్లౌజులు, సబ్బులు, మాస్కులు, యూనిఫారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి జిలాని బాషకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసప్ప, జయరాముడు, మాధవి, గాదిలింగ, రాముడు, నరసమ్మ, పోలమ్మ పాల్గొన్నారు.


ప్రయివేట్‌కు అప్పజెప్పడం తగదు

- మెడికల్ కళాశాల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ భిక్షాటన

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మెడికల్ కళాశాలను ప్రయివేట్‌కు అప్పజెప్పడం తగదని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. కళాశాల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేపట్టారు. బుధవారం ఆదోనిలో మున్సిపల్ మెయిన్ రోడ్డులో అర్ధనగ్నంగా పాదాచారులు, దుకాణదారుల నుంచి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి శశిధర్ మాట్లాడారు. ప్రభుత్వ ధనంతో నిర్మించిన కళాశాల నిర్వహణ ప్రయివేట్‌కు అప్పజెప్పడం ప్రభుత్వానికి తగదన్నారు. 80 శాతం కళాశాల నిర్మాణం జరిగిందని, కొంత నిధులు కేటాయిస్తే పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రభుత్వం ప్రారంభిస్తే సరిపోతుందని అన్నారు. ప్రయివేట్‌కు అప్పజెబితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందే పరిస్థితి ఉండదని చెప్పారు. ఇప్పటికీ వంద కిలోమీటర్ల దూరం ఉన్న కర్నూలుకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇక్కడ మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయితే ఆదోని ప్రభుత్వాస్పత్రి స్థాయి పెరిగి ప్రొఫెసర్లు, వైద్యులు ఇక్కడికి వస్తారని చెప్పారు. ప్రభుత్వమే కళాశాలను నిర్మించి త్వరలోనే ప్రారంభించాలని కోరారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఉమాకాంత్, చిరు, రాజు, మహేష్, భరత్, అలీబాష, దేవరాజు, హాజీ, వీరేష్ పాల్గొన్నారు.


భిక్షాటన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


కేక్ కట్ చేస్తున్న నాయకులు

అభిమానం వెలకట్టలేనిది..!

- టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి నాయకులు, అభిమానులు అభిమానం వెలకట్టలేనిదని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప పేర్కొన్నారు. బుధవారం చెన్న బసప్ప పుట్టినరోజు వేడుకలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, దొడ్డన గౌడ్, కురుగోడప్ప, ఉరుకుంద రవి, ఎరిగేరి శేఖర్, అబ్దుల్ రహిమాన్, మంజునాథ, సిద్ధు, రాజబాబు చౌదరి, సోమన్న, భీమయ్య, పుగి నాగప్ప పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలి

- డిఎల్‌డిఒ బాలకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

పంచాయతీల్లో పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని డిఎల్‌డిఒ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఐవిఆర్ కాల్స్‌లో వెనుకబడిన మండలంలోని కున్నూరు పంచాయతీని బుధవారం సందర్శించారు. గ్రామంలో తిరుగుతూ పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనుల నిర్వహణ, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ పనితీరును పరిశీలించారు. సచివాలయ సిబ్బంది, ప్రజలతో మాట్లాడుతూ... పంచాయతీ, సచివాలయ సిబ్బంది గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు రాకుండా దృష్టి పెట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సోమేష్ పాల్గొన్నారు.

నాణ్యత ఉన్న ఉల్లి రూ.1,200తో కొనుగోలు

ప్రజాశక్తి - కోసిగి

నాణ్యత ఉన్న ఉల్లిని ప్రభుత్వం రూ.1,200తో కొనుగోలు చేసి గిట్టుబాటు ధర గిట్టుబాటు ధర ఇస్తుందని ఎఒ ఎం.వరప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని డి.బెళగల్ గ్రామంలో 'పొలం పిలుస్తోంది'లో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటించారు. సచివాలయంలో రైతులతో సమావేశం నిర్వహించి అనంతరం క్షేత్ర పర్యటన చేశారు. ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం ఉల్లి క్వింటా రూ.1,200 చొప్పున ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో యూరియా లభ్యత గురించి, ఎరువుల వినియోగం గురించి రైతులకు వివరించారు. అనంతరం పత్తి, ఉల్లి పంట పొలాలను పరిశీలించారు.

సొంత నిధులతో గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - కోసిగి

గ్రామంలోని ఉరుకుందకు వెళ్లే దారిలో ఉన్న చాప వంకపై పడిన గుంతలను గ్రామ పెద్దలు వక్రాణి వెంకటేశ్వర్లు, వక్రాణి గోవిందులు సొంత నిధులతో బుధవారం పూడ్చి వేయించారు. ఉరుకుందకు వెళ్లే భక్తులు, గ్రామాలకు, పొలాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడేవారు. చిన్నపాటి వర్షానికే వంకపై నీరు ప్రవహిస్తుండడంతో పెద్దపెద్ద గుంతలు పడి ప్రమాదాల బారిన పడిన సంఘటనలూ ఉన్నాయి. గుంతలు పూడ్చడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సిడిపిఒ నరసమ్మను సస్పెండ్ చేయాలి

- అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరు సిడిపిఒ నరసమ్మను సస్పెండ్ చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కెపి.నారాయణస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటమ్మ, సిఐటియు నాయకులు హనుమంతు మాట్లాడారు. మండలంలోని కురవల్లి గ్రామం అంగన్వాడీ వర్కర్ భువనేశ్వరిని వేధింపులకు గురి చేయడం సరైంది కాదన్నారు. భువనేశ్వరి గ్రామంలో నిజాయితీగా పని చేస్తున్నారని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల వస్తువులను సక్రమంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ప్రజల నుంచి ఫిర్యాదులు లేకున్నా సిడిపిఒ డబ్బుల కోసం కక్కుర్తిపడి అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి డబ్బులు ఇస్తే సరే లేదంటే సస్పెండ్ చేస్తానని బెదిరించారని చెప్పారు. ఇప్పటికే ఆలూరు ప్రాజెక్టులోని అనేక మంది అంగన్వాడీ కార్యకర్తలను వేధించి సిడిపిఒ డబ్బులు వసూలు చేశారని, దీనిపై జిల్లా ఐసిడిఎస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరారు. లేకపోతే ఆలూరు ప్రాజెక్టులో అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు షేకున్‌బీ, రాధమ్మ, సిఐటియు నాయకులు షాకీర్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు గోవర్ధన్, వీరేష్, రైతుసంఘం నాయకులు ఈరన్న, అంగన్వాడీలు శ్యామల, అనసూయ, లేపాక్షి, వెంకటలక్ష్మి, రాజేశ్వరి, పుష్పవతి పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


లేఅవుట్లను పరిశీలిస్తున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ప్రభుత్వ నిబంధనలకు లోబడి లేఅవుట్లు ఉండాలి

- కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - హొళగుంద

ప్రభుత్వ నిబంధనలకు లోబడి లేఅవుట్లు ఉండాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం హొళగుందలో పలు లేఅవుట్లను ఆయన మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ఇంతకుముందు అనధికారికంగా వేసిన లేఅవుట్లను ప్రభుత్వ నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా లేఅవుట్లు వేసి అమ్మకాలు జరిపితే ఇబ్బంది పడతారన్నారు. ఏదైనా చట్టపరిధిలో జరిగితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

- ఎఇ ప్రసన్నకుమార్


సమస్యలు విన్నవిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని 23వ వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో ఎఇ ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. బుధవారం 23వ వార్డులోని మునెప్ప నగర్, రాధాకృష్ణ కాలనీ, పంపన గౌడ్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, వార్డు అధ్యక్షులు ఎస్.మహబూబ్ బాషా అధ్యక్షతన పర్యటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. డ్యామేజ్ అయిన పోల్స్‌ను, విద్యుత్ స్తంభాలను మార్చాలని, స్తంభాలకు తీగలు లాగాలని, హైవోల్టేజీతో విద్యుత్ సమస్య ఉందని తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. డ్యామేజ్ స్తంభాలను మారుస్తూ, కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తామని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. వార్డు ప్రజలకు విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని, నిర్లక్ష్యం చేసే ప్రసక్తే లేదని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. నాయకులు బొగిడే నాగరాజు, వార్డు ప్రధాన కార్యదర్శి బత్తిన సురేష్, విశ్వనాథ్, సురేంద్ర పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలు నమోదు చేసుకోవాలి : ఎఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను ప్రతి రైతూ నమోదు చేయించుకోవాలని ఎఒ శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు. బుధవారం మండలంలోని కాజీపురం, గుమ్మనూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. కంది, మిరప, పత్తి, వరి, వేరుశనగ పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఎఇఒ రమాదేవి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు ప్రతాప్ నాయుడు, వెంకటేష్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు

ప్రజాశక్తి - హొళగుంద

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నలుగురు విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కబీర్ సాహెబ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఆంధ్ర కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కోసిగిలో ఎంపిక పోటీలు జరిగాయని, గొల్లపూడిలో ఈనెల 25 నుంచి 28 వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాఠశాల నుంచి భూమిక, ఐశ్వర్య, అనురాధ, గాయత్రి ఎంపికయ్యారని తెలిపారు. అంతకుముందు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పెద్ద మహబూబ్ బాషా విద్యార్థినులను అభినందించారు.

అక్టోబర్ 17 వరకు పోషకాహార మాసోత్సవాలు

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత

ప్రజాశక్తి - గోనెగండ్ల

'స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్'లో భాగంగా ఈనెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు పోషకాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత తెలిపారు. బుధవారం గోనెగండ్ల ప్రభుత్వాస్పత్రి సమావేశ భవనంలో 'స్వస్థ నారి - స్వశక్త్ పరివార్ అభియాన్' ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ... రక్తహీనత, బరువు తక్కువ పిల్లల్లో ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, మహిళల్లో అనారోగ్య సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పౌష్టికాహారంపై మహిళల్లో మాత్రమే కాకుండా పురుషుల భాగస్వామ్యంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వాస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంగ రవళి, సర్పంచి హైమావతిలు ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. **దేవనకొండ** మండలంలోని తెర్నేకల్ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'స్వస్థ నారి - స్వశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెర్నేకల్ ఆరోగ్య వైద్యాధికారులు అరుణజ్యోతి, వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణుల ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్‌సిడి వ్యాధుల స్క్రీనింగ్, పోషకాహారంపై ఆరోగ్య విద్యా బోధన, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండి మహిళలు తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. సర్పంచి అరుణ్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి రంగస్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణుడు, సూపర్‌వైజర్ మద్దిలేటి, గ్రామ పెద్దలు చిన్న రాముడు, నాగేష్ పాల్గొన్నారు. **నందవరం** ప్రభుత్వాస్పత్రిలో మండల వైద్యాధికారిని శ్రీలేఖ ఆధ్వర్యంలో 'స్వస్థనారి - స్వశక్త్ పరివార్ అభియాన్' నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... మాతా, శిశు మరణాలు సంభవించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. కాన్పులు కచ్చితంగా ప్రభుత్వాస్పత్రిలో అయ్యేలా మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అందించే పోషక పదార్థాలు వారికి చేరేలా చూడాలని తెలిపారు. అనంతరం న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పెద్దతుంబలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బల్లేకల్లు గ్రామంలో ప్రారంభించారు. సర్పంచి లోకేష్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మంగమ్మ, మలేరియా అబ్జర్వర్ మురాలయ్య, సిహెచ్ఒ నాగరాజు, ఎఎన్ఎం ఓబులమ్మ పాల్గొన్నారు.


గోనెగండ్లలో అన్నప్రాసన నిర్వహిస్తున్న సిబ్బంది


దేవనకొండలో మాట్లాడుతున్న వైద్యాధికారులు


నందవరంలో అన్నప్రాసన చేస్తున్న అధికారులు

ప్రతిఒక్కరికీ సమాచారం ఇవ్వలేం..!

- జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

'పెద్ద పత్రికలకు సమాచారం ఇచ్చాం. ప్రతి ఒక్క విలేకరికీ ఇవ్వలేం' అని జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని దిబ్బనకల్ పంచాయతీలో జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి ఐవిఆర్ఎస్ కాల్స్‌పై, శానిటేషన్ డోర్ టు డోర్ కలెక్షన్, డ్రింకింగ్ వాటర్‌పై ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం ఉందని తెలుసుకున్న అక్కడున్న ఒకరిద్దరు విలేకరులకు సమాచారం అందించారు. అనంతరం జడ్‌పి సిఇఒ కార్యాలయంలో ఉన్నారని తెలుసుకున్న కొందరు విలేకరులు కార్యాలయంలోకి ప్రవేశించారు. కార్యాలయంలో జడ్‌పి సిఇఒ మాట్లాడుతూ... ఇంతకుముందే ప్రధాన విలేకరులకు సమాచారం ఇచ్చామని, ప్రతి విలేకరికీ సమాచారం ఇవ్వలేమని తెలిపారు. ఫొటో తీసుకొని ఇష్టమొచ్చింది రాసుకోండని ఎగతాళిగా మాట్లాడారు. ఖంగుతున్న విలేకరులు అక్కడి నుంచి బయటకు వచ్చేశారు. అక్కడే ఉన్న ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ జనార్ధన నోరు మెదపలేకపోయారు.


మాట్లాడుతున్న జడ్‌పి సిఇఒ

పరిశుభ్రతతో రోగాలు దరి చేరవు

- మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి


ప్రజాశక్తి - ఆదోని

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరి చేరవని మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి తెలిపారు. స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణ నుంచి భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. చైర్మన్ లోకేశ్వరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తూ చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల దోమల వృద్ధి చెందుతాయని తెలిపారు. మున్సిపల్ ఇంజినీర్ సత్యనారాయణ, చలపతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, రవి, రంజిత్, వీరారెడ్డి ఉన్నారు.

నాకు న్యాయం చేయండి

- రెండేళ్లుగా సమస్యను పరిష్కరించని నాయకులు, అధికారులు - రైతు ఆవేదన

ప్రజాశక్తి - నందవరం


పొలంలో నిలిచిన నీటిని చూపిస్తున్న రైతు

తనకు న్యాయం చేయాలంటూ మండలంలోని పెద్దకొత్తిలి గ్రామానికి చెందిన రైతు చాకలి లక్ష్మన్న కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు 70 సెంట్ల పొలం ఉందని, గతంలో ప్రభుత్వం చిన్నకొత్తిలి గ్రామం నుంచి పూలచింత గ్రామానికి తాగునీటిని సరఫరా చేసేందుకు పైపులైన్ వేసిందని తెలిపారు. పైపులైన్ తన పొలం గుండా వెళ్లిందని, రెండేళ్ల క్రితం పైపులైన్ లీకయిందని, నీరు నిరంతరం వస్తోందని చెప్పారు. నీరు నిలిచి ఉండడంతో అక్కడ పంట వేసుకోవడానికి, సేద్యం చేసుకోవడానికి, కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా పోయిందని వాపోయారు. తనకున్న 70 సెంట్ల పొలంలో సగం వరకు నీరు నిలిచి ఉన్నాయని చెప్పారు. ఈఏడాది ఏడతెరపీ లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇబ్బందులు పడుతున్నామని, లీకయిన నీరు, నిరంతరం కురుస్తున్న వర్షాలకు పొలం బురదమయంగా మారిందని తెలిపారు. తేమ ఆరకపోవడంతో పత్తి పంటకు తెగులు సోకిందని చెప్పారు. సమస్యను పరిష్కరించాలని రెండేళ్లుగా ఇరువర్గాల నాయకులను, అధికారులను కోరినట్లు తెలిపారు. 'పొలాన్ని సందర్శించి సమస్యను రేపు పరిష్కరిస్తాం.. ఎల్లుండి పరిష్కరిస్తామ'ంటూ పరిష్కరించడం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.


మీనాక్షి నాయుడును గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. బుధవారం ఆయన నివాసం వద్ద పట్టణ, మండల పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. పార్టీని అంటిపెట్టుకొని ఉన్న వారిని అధిష్ఠానం ఎప్పుడూ మరవదని తెలిపారు. అధికారం ఉన్నా పనులు కావని అధైర్య పడవద్దని సూచించారు. సర్పంచి, ఎంపిటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటి చైర్మన్ పదవి సొంతం చేసుకునేలా ఇప్పటి నుంచే పావులు కదపాలని తెలిపారు. పట్టణ అధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, మండల అధ్యక్షులుగా దొడ్డనకేరి మాజీ ఎంపిటిసి కురువ శివప్ప, ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ప్రకటించారు. అంతకుముందు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.10,14,167 చెక్కుల రూపంలో అందించారు. ఆరోగ్యశ్రీ వర్తించని జబ్బులకు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన ప్రతి ఒక్కరికీ బిల్ ఇవ్వాలని కొందరు ఇబ్బందులు గురిచేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్తామని ఆస్పత్రుల యాజమాన్యానికి హెచ్చరించారు. అనంతరం మీనాక్షి నాయుడును పట్టణ, మండల అధ్యక్షులు గజమాలతో సన్మానించారు. నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, మారుతి, వలమన్న, వెంకటేష్, షేకన్న, వీరేంద్ర, శేఖర్ రెడ్డి, బసవ, బాలస్వామి, నాగరాజు, సుబ్బు, లక్ష్మీనారాయణ, బాలు, వెంకీ, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలో తాగునీరు, రోడ్లు, శ్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న, కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరారెడ్డి మాట్లాడారు. మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి నెమలికల్ ఎస్ఎస్ ట్యాంకు నుంచి బసరకోడు వరకు అదనపు పైపులైన్ వేయాలని కోరారు. కుప్పగల్లు ఎస్ఎస్ ట్యాంకు నుంచి పాండవగల్లు వరకు అదనపు పైపులైన్ వేయాలని, హనుమాన్ స్కీం దగ్గర, కుప్పగల్ స్కీం దగ్గర ఫిల్టర్ బెడ్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎంపిడిఒ జనార్ధనకు వినతిపత్రం అందజేశారు. మండల నాయకులు బాష, పాండురంగ, హనీఫ్ బాష, రామాంజనేయులు, తాయన్న, తిక్కన్న పాల్గొన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండల సర్వసభ్య సమావేశం బుధవారం కోరం లేకపోవడంతో వాయిదా పడినట్లు ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ జనార్ధన పేర్కొన్నారు. మండలంలో 23 మంది ఎంపిటిసిలు ఉండగా.. వీరిలో 1/3 వంతు సభ్యులు హాజరైతే మండల సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది. ఎంపిపి దానమ్మ, ఒక ఎంపిటిసి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు వాదిరాజ్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అస్లాం ఖాద్రీ రావడంతో మండల సమావేశం వాయిదా వేశారు.

వైసిపి ప్రభుత్వ హయాంలో నిద్రపోయారా ?

టిడిపి జిల్లా న్యాయవాదులు నూటి ప్రశ్న

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్

కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలంటూ కొంతమంది వైసిపితో సంబంధాలు ఉన్న న్యాయవాదులు రోడ్లెక్కి ధర్నాలు చేయడాన్ని టిడిపి లీగల్‌సెల్ విభాగం ఖండించింది. బుధవారం జిల్లా టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షులు కెయి.జగదీష్, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు దాసేట్టి శ్రీనివాసులు, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, పార్టీ ఇతర న్యాయవాదులతో కలిసి జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిన్న ధర్నాలు చేసిన వైసిపి న్యాయవాదులు 2019-2024 మధ్య కాలంలో వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు నిద్రావస్తలో ఉన్నారా! అని ప్రశ్నించారు. టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రం విడిపోయిన సందర్భంలో 2014ల జరిగిన ఎన్నికల సందర్భంగానే అనాడే కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కట్టుబడి పనిచేస్తామన్నారు. అప్పటి నుండి రాజదానితోపాటు మిగిలిన అభివద్ధి పనులపై శ్రద్ధచూపారన్నారు. ప్రజలలో కూటమి ప్రభుత్వంపై వస్తున్న అధరణ చూసి జీర్ణించుకొలేని వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రజల దృష్టిమరల్చాలన్న ఉద్దేశంతో మంత్రుల పైన, ఎమ్మెల్యేలపైన అసత్యపు ఆరోపణలు చేయిస్తున్నారని అన్నారు. కర్నూలు



మాట్లాడుతున్న టిడిపి న్యాయవాదులు

జిల్లాలో మంత్రి టి.జి. భరత్ పై కూడా ఎబిసి క్యాంపుల స్థలాలు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ప్రచారం చేయిస్తున్నారని వారికి అంత అవసరం వారికి లేదన్నారు. ఇప్పటికైనా వైసిపి న్యాయవాదులకు చిత్తశు ద్ధి అనేది ఉంటే ఇలాంటి చౌకబారు ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ న్యాయవాదులు ఎస్.చంద్రశేఖర్, ఎల్‌వి.ప్రసాద్, శ్రీనివాసబట్, భాస్కరరెడ్డి, నాగమునీ, గణేష్, గోవిందు, పార్టీ నాయకులు డి. జేమ్స్, సత్రం రామక్రిష్ణుడు, పి.హనుమంతరావుచౌదరి పాల్గొన్నారు.



నెట్ బాల్‌లో గార్గేయపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

గార్గేయపురం జిల్లా పరిషత్ పాఠశాల నెట్ బాల్ ఎంపిక పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపిక అయినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాముడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికల నెట్‌బాల్ పోటీలలో జడ్‌పిహెచ్‌ఎస్ గార్గేయపురం క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపి కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. అండర్ 17 బాలికల విభాగంలో ఆర్ శిరోమణి, ఆర్ అనన్య, బాలుర విభాగంలో చాణిక్య వరప్రసాద్, ఆనంద్‌రాజ్, అండర్ 14 బాలుర విభాగంలో తవరక్‌అలీ, బాలికల విభాగంలో ఆర్ లిల్లీ కర్నూలు జిల్లా నెట్ బాల్ జట్టుకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ విజయకుమార్, రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

జబ్బల శ్రీనివాస్‌ను బహిష్కరించండి

మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కురువల నాయకుడిగా చలామణి అవుతూ కురువల అభివృద్ధిని నీరుగార్చే కురువల ద్రోహి జబ్బల శ్రీనివాసులును కురువ సమాజం నుంచి బహిష్కరించాలని కురువ సంఘం సీనియర్ నాయకులు మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకట రాముడు కురువ సమాజాన్ని కోరారు. బుధవారం కర్నూలు నగరంలోని బి క్యాంపు బిసి భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కురువల సంక్షేమం అభివద్ధిని, ఐక్యతను కాంక్షిస్తూ కురువల ఆధ్యాత్మిక గురువు అయిన కన్నమదాసు విగ్రహ ఏర్పాటు సందర్భంగా మంత్రి సవిత అక్టోబర్ 10న తిరుపతిలో సభను నిర్వహించ తలపెట్టారన్నారు. దీనిపై జబ్బల శ్రీనివాసు, తన కొంతమంది అనుచరులతో కలసి సభను బహిష్కరించాలంటూ అడ్డుకోవాలంటూ మీడియా ముఖంగా మాట్లాడారన్నారు. దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జబ్బల శ్రీనివాసు తన స్వార్థం కోసం అడ్డదారులు తొక్కుతూ ఆర్థికంగా ఎదిగారన్నారు. తన ఆస్తులను పరిరక్షించుకోవడానికి ఏ పార్టీ అధికారంలో



ఉంటే ఆ పార్టీ వాడినంటూ నాయకుల వెంట తిరిగే రాజకీయ బ్రోకర్ అని విమర్శించారు. కురువల కోసం పాటుపడే సవితమ్మ తలపెట్టిన బహిరంగ సభను కురువ సోదరులు మద్దతునిస్తూ సభను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీమోహన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు బండారి శ్రీనివాసులు జాతీయ సంఘోలి రాయన్న, సంఘం బత్తిన కిరణ్ కుమార్, రంగస్వామి, మురళీ మనోహర్, నల్లన్న, యుగంధర్, లాలు, పురుషోత్తం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి మహిళా స్వయం ఉపాధితో ఎదగాలి

ప్రజాశక్తి-వెల్దుర్తి

ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదగాలని డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి అన్నారు. బుధవారం శ్రీ శక్తి భవన్లో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్షణ నిర్వహించారు. ఎపిఎం అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించగా పిడి మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలో 8655 మంది నిరక్షరాశులుగా ఉన్నట్టు తెలిపారు. మొదటి విడతగా 3610 మంది నిరక్షరాశులయిన పొదుపు మహిళలకు చదువు నేర్పుటకు వాలంటీర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. ఒక్కో వాలంటీరు పదిమందికి చదువు నేర్పించాలని అన్నారు. అనంతరం పట్టణంలో ఎగ్ సెంటర్లను సందర్శించి సంతోషం వ్యక్తంచేశారు. తదనంతరం కార్యాలయంలో వెలుగు సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సిబ్బంది పనితీరు మండలంలోని సంఘాల పనితీరు వాటిని నిర్వహణ స్వయం ఉపాధి తదితర విషయాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతాప్, సూపర్వైజర్ రమణయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

24న కోడుమూరులో మెగా మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-కోడుమూరు

కోడుమూరు పట్టణంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉదయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వస్థ్ నారీ-స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సూపర్డెంట్ బి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం వృద్ధులు, మహిళలు చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు వారి ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు చేశారు. ఆసుపత్రిలో 196 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 24న మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళలందరికీ ఆరోగ్య విషయంలో రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పథకాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు స్వస్థ్ నారీ-స్వశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఈ నెల 24న కోడుమూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని రకాల జబ్బులకు పదిమంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ ప్రోగ్రాం లో పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరించనున్నారన్నారు. మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారు. మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం చేస్తా రని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసు పత్రి డాక్టర్లు పి హదసా, పిపెద్దయ్య, ఎం గిరి, భాస్కర్ స్టాఫ్ నర్స్‌కె.లక్ష్మి ,హాస్పిటల్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.



మెగామెడికల్ క్యాంపుపోస్టర్‌ను విడుదల చేస్తున్న వైద్యులు

ఆంధ్ర యువ సంకల్ప్‌లో పాల్గొనండి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఆంధ్ర యువ సంకల్ప్ 2కె25లి అనే కార్యక్రమంలో యువత పాల్గొనాలని శత్రువు డాక్టర్ కె. వేణుగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్క పాఠశాలల, కళాశాలల విద్యార్థులు యూత్, యువజన సంఘాల సభ్యులు సమాజ బాధ్యతల పరంగా, ఆరోగ్యం పరంగా, సాంకేతిక సాజనాత్మకతల మీద వీడియోలను రూపొందించి వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బుధవారం సిఎం సహాయ నిధి చెక్కులను బాధితుల కుటుంబాలకు పంపిణీ చేశారు. సిబెలగల్ మండలానికి చెందిన పలుదొడ్డి నాగేంద్ర అనారోగ్య కారణాలవల్ల హాస్పిటల్‌లో చికిత్స చేసుకుంటూ మరణించారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున వారు సహాయం కోసం ఎమ్మెల్యేని సంప్రదించగా సిఎంఆర్‌ఎఫ్ పథకం కింద మృతుని భార్య పలుదొడ్డి వెంకటేశ్వరమ్మకు రూ.196703 చెక్కును అందజేశారు. కర్నూలు అర్బన్ బాలాజీ నగర్ కి చెందిన షేక్ ముబీన బేగంకు రూ. 20000 చెక్కును అందజేశారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

కోడుమూరు మండలం పులకుర్తి ముల్లా రహిమాన్, వారి భార్యతో కలిసి బైక్ పై కర్నూలు నుండి పులకుర్తి వెళ్తున్న మార్గంలో ప్రమాదవశాత్తు ఆటో ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వారిని పరామర్శించారు. వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన ఎంపీ



కర్నూలు జిల్లాలో యూరియా కొరత రాకుండా అవసరమైన మేరకు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడును ఎంపి కలిశారు. ఈ సందర్భంగా యూరియా సరఫరా పై చర్చించారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు యూరియాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా కొరత రానీయకుండా చూస్తామని తెలిపారు.

వ్యాధులపై అవగాహనఅవసరం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జన్మదిన సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్తనారీ - స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఉలిందకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉలిందకొండ టిడిపి సీనియర్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ ఇవి రమణ ప్రారంభించారు. కల్లూరు మండలం ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రజలకు బాలింతలకు క్యాన్సర్, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన, దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి, టిబి, హైపటేటిస్ గురించి, క్యాన్సర్ పరీక్షలు, క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్ ఇవి రమణ, గ్రామ సర్పంచ్ సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో టిడిపి, బిజెపి నాయకులు బాలింతలతో కలసి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని బాలింతలకు రోగులకు పండ్లు - బ్రెడ్డు ప్యాకెట్స్ పంపిణీ చేశారు.